# FACULTY DEVELOPMENT PROGRAM

## 24-05-5025

ది **24 5 2025** నాడు **తెలుగు శాఖ** మరియు **రీసెర్చ్** సెల్ **R&D** వారి సంయుక్త ఆధ్వర్యంలో **అధ్యాపకులకు నైపుణ్య శిక్షణ తరగతులు FDP ప్రోగ్రాం** కేబీఎన్ కళాశాల నందు ఉదయం **10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల** వరకు నిర్వహించడం జరిగింది.

**రిసోర్స్ పర్సన్ గా ఔచిత్యం మాసపత్రిక ప్రధాన సంపాదకులు, అవధాని, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ రాంబట్ల పార్వతీశ్వర శర్మ** గారు విశాఖపట్నం వారు హాజరు కావడం జరిగింది.


వీరు **తెలుగులో పరిశోధనా పత్రం ఎలా రాయాలి అనే అంశం**పై సుదీర్ఘంగా సవివరంగా సుమారు **56 స్లైడ్ లతో** వివరించడం జరిగింది. దానిలో దానితోపాటు పరిశోధనా పత్ర రచనలో- పరిశోధన వ్యాసాలు వేదికలు- పరిశోధనా వ్యాస స్వరూపం- పరిశోధన వ్యాసరచన క్రమం- వ్యాస శీర్షిక- పరిశోధన సమాచారం విభాగాలు- ఉల్లేఖనాలు- ఉప హృతాలు- ప్లాగరిజం పరిహరణ- సాంకేతిక విజ్ఞానం- మరికొన్ని ముఖ్యాంశాల గురించి వివరించడం జరిగింది.

తదనంతరం ఆధునిక సాంకేతిక ఉపకారణాల వినియోగం గురించి వివరించడం జరిగింది. ఈ FDP కి డిపార్ట్మెంట్ సభ్యులు మరియు హిందీ శాఖ సభ్యురాలు శ్రీమతి రేణుక గారు మరియు పరిసర ప్రాంత అధ్యాపకులు 5గురు హాజరు కావడం జరిగింది.

చివరలో రిసోర్స్ పర్సన్ గారిని EO డాక్టర్ నారాయణరావు గారు, ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి గారు,R&D సెల్ డాక్టర్ కిరణ్ గారు మరియు డిపార్ట్మెంట్ సభ్యుల సమక్షంలో సత్కరించడం జరిగింది. పాల్గొన్న వారికి ఆన్లైన్లో ధృవీకరణ పత్రాలు అందజేయడం జరిగింది.




పరిశోధన వ్యాసాలు
పత్రికలు
సదస్సులు – ప్రచురణ
వ్యాససంకలనాలు
కార్యశాలలు
ప్రత్యేకసంచికలు


పరిశోధనవ్యాస రచనాక్రమం (సైంటిఫిక్ రైటింగ్ ఆధారంగా)
1. ఊహాప్రతిపాదన /
2. సమాచార విశ్లేషణల
3. చర్చలు / ఉపసంహారం
4. పరిచయం/ ప్రవేశిక
5. వ్యాససంగ్రహం
6. శీర్షిక
Write in a different order
1. Methods
Results
5. Abstract
6. Title




ISO 9001-2015 CERTIFIED

NAAC 'A++' GRADE CYCLE 4

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE

(Sponsored by S.K.P.V.V. Hindu High Schools' Committee) (AUTONOMOUS)

Kothapeta, Vijayawada - 520 001.

SKPVV INSTITUTIONS

## Certificate

*This is to certify that Prof./Dr./Mr./Ms* **Dr.J.V.Chalapathi Rao**

*of* **K.B.N.College(Autonomous), Vijayawada**

*participated in the Faculty Development Programme on* **"తెలుగులో పరిశోధన పత్ర రచన - అధునాతన సాంకేతిక విధానాలు"** *organized by Department of* ***Telugu*** *in association with* ***Research & Development Cell****, KBN College Vijayawada, on* ***24th May, 2025.***

HOD
Telugu


Director
R&D Cell

Principal

# Paper Clippings

ఈనాడు
epaper.eenadu.net

## పరిశోధనలతో నైపుణ్యాలకు పదును




భాషోపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో వివరిస్తున్న సాహితీవేత్త పార్వతీశ్వర శర్మ

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** పరిశోధనల వల్ల భాషోపాధ్యాయులు తమ వృత్తి నైపుణ్యాలను మరింత రూపుదిద్దుకోవచ్చని సాహితీవేత్త రాంభట్ల పార్వతీశ్వర శర్మ సూచించారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల రీసెర్చ్ విభాగం, తెలుగు విభాగం సంయుక్త ఆధ్వర్యంలో భాషోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం (ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశోధన పత్ర రచనకు విస్తృతంగా అధ్యయనం చేయాలని అన్నారు. అధునాతన సాంకేతిక విధానాలను భాషా పరిశోధనకు పత్ర రచనకు అన్వయించే విధానాన్ని తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఏవో నారాయణరావు, వైస్ ప్రిన్సిపల్స్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Date : 27/05/2025 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo :

ఆంధ్రప్రభ

## వృత్తి నైపుణ్యానికి పరిశోధన కీలకం

**భవానిపురం,మే 26 (ఆంధ్రప్రభ) :** నిరంతర అధ్యయనం, పరిశోధన ద్వారా భాషోపాధ్యాయులు తమ వృత్తి నైపుణ్యాలను వృద్ధి చేసుకోవచ్చని ప్రముఖ సాహితీవేత్త, 'ఔచిత్యమ్' పత్రిక ప్రధాన సంపాదకులు డాక్టర్ రాంభట్ల పార్వతీశ్వర శర్మ అన్నారు. కె.బి.ఎన్. కళాశాల రీసెర్చ్ సెల్, తెలుగు విభాగం సంయుక్త ఆధ్వర్యంలో భాషోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం (ఫ్యాకల్టీ డవలప్మెంట్ ప్రోగ్రాం) జరిగింది. ఈ సందర్భంగా పార్వతీశర్మ శర్మ మాట్లాడుతూ పరిశోధన పత్ర రచనకు విస్తృతంగా అధ్యయనం చేయాలన్నారు. పరిశోధనాంశం



ఎంపిక, పరిశోధన విధానాలు, పద్ధతులు, సమాచార సేకరణ, పత్ర రచన తదితర అంశాలు మొదలు పూర్తి పరిశోధన పత్ర రచన చేయటం వరకు ప్రతి అంశాన్ని ఉదాహరణ పూర్వకంగా వివరించారు. అధునాతన సాంకేతిక విధానాలను భాషా పరిశోధనకు, పరిశోధన పత్ర రచనకు అన్వయించే విధానాన్ని వివరించారు. ప్రామాణిక గ్రంథాల ఆధారంగా ఉపయుక్త గ్రంథ సూచి (బిబ్లియోగ్రఫీ) రచన వరకు అనుసరించాల్సిన విధానాలను ఉదాహరణలతో వివరించారు. పరిశోధన నాణ్యతను మెరుగుపరచడంలో చాట్ జిపిటి వంటి అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ఎలా ఉపయోగపడతాయో స్పష్టంగా వివరించారు. ఈ టూల్స్ వాడకం ద్వారా ఆధార గణన, మూలగ్రంథాల సేకరణ, విశ్లేషణ సామర్థం పెరుగుతుందని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె.రామకృష్ణ పి.ఎల్.రమేష్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

27/05/2025 | Vijayawada | Page : 2
Source : https://epaper.prabhanews.com